ఈ-పంట జాబితాను సరి చూసుకోవాలి

ప్రజాశక్తి-కడియం

ఈ-పంట సోషల్ ఆడిట్ లిస్టులో రైతుల వివరాలు సరి చూసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు సూచించారు. కడియం మండలం మాధవరాయుడుపాలెం రైతు సేవా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, మండల వ్యవసాయ అధికారి కె.ద్వారకాదేవి మాధవరాయుడు పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, రైతుల సమక్షంలో ఈ-పంట సోషల్ ఆడిట్ లిస్ట్‌ను మంగళవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ రైతుల పంట నమోదు వివరాల్లో ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 18లోగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

అడిషనల్ బాదుడు షురూ

పెరిగిన ఎయిర్ కండిషనర్ల వినియోగం
కిలోవాట్‌కు రూ. 1,700 చొప్పున వసూలు
జిల్లా వినియోగదారులపై రూ. 3 కోట్ల భారం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యుత్ వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం మరో బాదుడుకు తెరలేపింది. ఎండల నేపథ్యంలో ఉపశమనం కోసం ఎయిర్ కండిషనర్లు కొనుగోలు చేస్తున్న వారిని గుర్తించి అడిషన్ ఛార్జీలు వసూలు ప్రారంభించింది. గృహ విద్యుత్ వినియోగదారుల నుంచి సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, కిలోవాట్‌కు రూ.1,500, ఇతర ఛార్జీలు రూ.100 కలిపి మొత్తంగా రూ.1,800 చొప్పున చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు జారీ చేసింది. అదే విధంగా కమర్షియల్ వినియోగదారులకు కిలో వాట్‌కు రూ.2వేలు, సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 చొప్పున నోటీసులు అందజేస్తోంది. గడిచిన 3 నెలల్లో జిల్లా వ్యాప్తంగా అధికారులు సర్వే చేసి సుమారు 7,500 మంది వినియోగదారులు అదనపు వినియోగం చేస్తున్నారని గుర్తించారు. వారంతా నిర్ణీత సమయంలో రూ.3 కోట్లు చెల్లించాలని డిమాండ్ నోటీసులు జారీ చేశారు. వేసవి నేపథ్యంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిన విషయం విధితమే. అధికారుల గణాంకాల ప్రకారం జనవరిలో రోజువారీ విద్యుత్ వినియోగం సుమారుగా 18 మిలియన్ యూనిట్లు ఉండగా ఫిబ్రవరిలో 20 మిలియన్ యూనిట్లకు పెరిగింది. ఇటీవల రోజువారీ వినియోగం సుమారుగా 21 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. 'అదనపు' వినియోగదారులను గుర్తించి వారి నుంచి అదాయం పొందేలా విద్యుత్ సంస్థ కసరత్తు పూర్తి చేసింది.

'అడిషనల్' బాదుడు

విద్యుత్ సర్వీసు కనెక్షన్ తీసుకునే సమయంలో వినియోగ

సామర్థ్యం ఆధారంగా డిపాజిట్ చెల్లించి కనెక్షన్ అందజేస్తారు. తర్వాత కుటుంబ అవసరాలు, ఆర్థిక స్థోమత పెరిగే కొద్దీ అదనపు పరికరాలు కొనుగోలు చేయడం పరిపాటి. విద్యుత్ వినియోగం పెరుగుతుంది. దాంతో విద్యుత్ సంస్థ బాదుడు మొదలవుతుంది. తొలుత కనెక్షన్ తీసుకున్న సమయంలో పేర్కొన్న కెపాసిటీకి మించి విద్యుత్ వాడడంతో కిలోవాట్‌కు అదనంగా డెవల్‌పమెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్లు, అప్లికేషన్ ఫీజు, సూపర్‌విజన్ ఛార్జీలు, ఎస్‌జిఎస్‌టి, సిజిఎస్‌టి తదితరాల పేరిట మొత్తంగా రూ.1,800 వరకూ చెల్లించాల్సి ఉంటుంది. ఎసి ఉపయోగిస్తే నెలకు అదనంగా రెండు కిలోవాట్ల విద్యుత్ వాడకం ఉంటుంది. దీంతో కొత్తగా ఏసీలు ఉపయోగిస్తున్న వారిని అదనపు మొత్తాలు చెల్లించమంటూ విద్యుత్‌శాఖ నోటీసులు పంపుతోంది. గడువులోగా చెల్లించకుంటే కనెక్షన్ తొలగిస్తామన్న హెచ్చరికలు నోటీసులో పేర్కొంటుంది. సగటున చూస్తే ఎసిలు కొని నెల పాటు వాడిన వారందరికీ కనీసమంటే రూ. 4 వేలు చెల్లించాలని నోటీసులు జారీ అవుతున్నాయి.

మధ్య తరగతిపై పెనుభారం

ఏసీ బిగించుకుంటే అదనపు వాడకం పేరుతో బాదుడు మొదలవుతోంది. వేసవి నేపథ్యంలో వద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు ఉక్కపోతతో సతమతమవుతుండడంతో అత్యధికంగా మధ్య తరగతి కుటుంబాలు నెలసరి వాయిదాల పై ఏసీలు కొనుగోలు చేస్తున్నారు. వేసవిలో ఎండలు మండిపోతుండటం, ఉక్కపోత, ఫ్యానుగాలి మరింత వేడిని పంచడం వంటి కారణాలతో ఈ వేడిని తట్టుకోలేని ఏసీలు కొనుగోలు చేస్తున్నామని కొనుగోలుదారులు చెబుతున్నారు. జిల్లాలో పదుల సంఖ్యలో ఏజెన్సీలు, రిటైల్ దుకాణాలు 50 వరకూ ఉన్నాయి. రాజమహేంద్రవరంలోని ఓ ప్రముఖ ఏజెన్సీలోనే గత నెలలో 600 ఎసిలు, ఈ 500 పైగా ఎసిలు అమ్ముడయ్యాయి. ఏసీ వినియోగంతో నెలవారీ కరెంటు బిల్లులు పెరుగుతాయి. అయిదు వందలు దాటని బిల్లులు చెల్లించేవారు కూడా నెలకు రూ.వెయ్యి నుంచి రూ.2 వేల చెల్లించక తప్పడంలేదు. వేసవిలో మూడు నెలల పాటు తప్పనిసరై ఈ అదనపు భారాన్ని భరించేందుకు సిద్ధపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ అడిషనల్ పేరుతో షాక్ ఇస్తున్నారు.

హామీలు అమలు చేయాలి

'యువత పోరు'లో వైసిపి నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రరం

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ భేషరతుగా కూటమి ప్రభుత్వం అమలు చేయాలని వైసిపి నాయకులు డిమాండ్ చేవారు. యువత పోరు కార్యక్రమంలో భాగంగా బుధవారం బొమ్మూరులోని కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించామన్నారు. టిడిపి అబద్దాల పుట్టనే విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి విడుదల చేయాలన్నారు. వైసిపి సర్కారు అప్పుల వల్లే సూపర్ సిక్స్ అమలు చేయలేక పోతున్నానని ముఖ్యమంత్రి చెప్పడంలో అర్థం లేదన్నారు. పార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే బాబు గారి అనుభవం అంతా ఎక్కడికి పోయిందో అర్థం కావడం లేదన్నారు. హామీలు ఇచ్చేటప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ చేపట్టిన ఫీజు రియింబర్స్‌మెంట్ వల్ల ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగారన్నారు. అటువంటి పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. తక్షణం ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలన్నీ విడుదల చేయాలన్నారు. తొలుత యువ నాయకులు జక్కంపూడి రాజా, జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే మార్గాని ఎస్టేట్స్ నుంచి మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ హోం మంత్రి తానేటి. వనిత, వైసిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎంఎల్ఎలు తలారి వెంకట్రావు, సత్తి సూర్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి, యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, చందన నాగేశ్వర్, గిరిజాల బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీ మీట్

ప్రజాశక్తి -రాజమహేంద్ర వరం రూరల్

నగరంలో జెఎన్ రోడ్డులోని ఓ ప్రయివేటు సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన డిస్ట్రిక్ ఇండస్ట్రీ మీట్ - సంకల్ప్ ఉత్సాహంగా సాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జెసి చిన్నరాముడు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. జెసి ఎస్.చిన్నరాముడు హాజరై మాట్లాడారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యం పెంచే ప్రయత్నంలో సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం, జిల్లా యంత్రాంగం, పరిశ్రమల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. పరిశ్రమలు పేర్కొన్న అంశాలను గుర్తించి ఆ మేరకు మెరుగైన శిక్షణా కార్యక్రమాలను చేపడతామన్నారు. సభానంతరం ప్యానల్ డిస్కషన్ సెషన్ నిర్వహించారు. సర్వా రాయ షుగర్స్ ప్రతినిధి రాజ్‌కుమార్, ఆటో మోటివ్ మ్యానుఫ్యాక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి అశోక్ కుమార్, వరుణ్ మోటార్స్ ప్రతినిధి సుబ్బారావు ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్, గవర్నమెంట్ కాలేజీ, రాజమండ్రి ప్రతినిధి యర్రా రాము, నవతా ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధి వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు. ఆయా పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా బేదంపూడి బాబు వ్యవహరించారు. ప్రియా వందన సమర్పణ చేశారు. ఈ సభలో విద్యార్థులకు ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేసిన కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సునీత, స్కిల్ హబ్‌కు అందించిన సేవలకు సర్వారాయ షుగర్స్ ప్రతినిధి రాజ్ కుమార్‌కు పురస్కారాలు అందించారు. పలు ఇండస్ట్రీల ప్రతినిధులు, మానవ వనరులు ఎగ్జిక్యూటివ్‌లు వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ ప్రిన్సిపల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి హరిచంద్ర ప్రసాద్, యంగ్ ప్రొఫెషనల్ సిహెచ్ రాజ్ కుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి విడిజి.మురళి లుతదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీ మీట్‌లో మాట్లాడుతున్న జెసి చిన్నరాముడు

ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో బుధవారం ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఎస్ఇఒ కె.వాసుదేవరావు తెలిపారు. గణితం, చరిత్ర పరీక్ష జరిగిందన్నారు. 21 పరీక్ష కేంద్రాలలో అధికారులు తనిఖీ చేశారన్నారు. 1,760 విద్యార్థులకు 1,611 మంది హాజరయ్యారన్నారు. చరిత్ర పరీక్షకు మొత్తం 451 విద్యార్థులకు 405 మంది హాజరయ్యారన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం నియోజకవర్గంలోని టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్నామని రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేయడానికి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఈ నెలలో మెంబర్షిప్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో నాయకులను, కార్యకర్తలను భాగస్వామ్యులను చేయడానికి ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు చొప్పున 'కుటుంబ సాధికారిక సారథుల'ను నియమిస్తామన్నారు. పార్టీలో ఏ స్థాయి పదవిలో ఉన్నా, పార్టీలో ఏ స్థాయి పదవి పొందాలన్నా ప్రతి నాయకుడు తమ పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న 60 ఓట్లను ఆర్గనైజ్ చేసే కుటుంబ సాధికారిక సారథిగా ఉండాలన్నారు. మే నెలలో జరిగే మహానాడు కార్యక్రమం నాటికి అన్ని కమిటీలను నియమిస్తామన్నారు. ఈ నెలలో రాజానగరం నియోజవర్గ పరిధిలో సభ్యత్వం తీసుకున్న 45 వేల టిడిపి కుటుంబ సభ్యులకు సభ్యత్వం కార్డులు అందజేయడంతో పాటు ప్రతి 60 ఓట్లను ఆర్గనైజ్ చేసే కుటుంబ సాధికారక సారథుల నియమిస్తామన్నారు. ఈ నియామకాలకు నాయకులు, కార్యకర్తలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన నాయకులకు సూచించారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ప్రజా చైతన్యయాత్రలో నాయకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయించాలని సిపిఎం జిల్ల కమిటీ సభ్యులు బి.పూర్ణిమారాజు డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో బుధవారం ఆవలోని వాంబేగృహాలను సిపిఎం బృందం సందర్శించింది. స్థానికులు పలు సమస్యలను బృందం దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ బిల్లులు నెలనెలా పెరిగిపోతున్నాయని పలువురు వాపోయారు. ఈ సందర్భంగా పూర్ణిమరాజు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం రాజమహేంద్రవరం నగరంలో సుమారు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు (హామీ పత్రాలు)ను ఇచ్చిందన్నారు. కాని నేటికీ స్థలం చూపించలేదని తెలిపారు. వెంటనే హామీ పత్రాలు ఇచ్చిన వారికి స్థలం చూపించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలం చూపకపోవడంతో లబ్ధిదారులు అద్దె ఇళ్లల్లోనే గడపాల్సి వస్తుందన్నారు. అద్దెలు కట్టలేక ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరుదబాటు ఛార్జీల పేరు ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం మోపుతుందన్నారు. గత ప్రభుత్వం మోపిన ట్రూ ఆఫ్ ఛార్జీల బారాన్ని కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందన్నారు. దీనివల్ల సగటున ప్రతి కుటుంబంపై రూ.200 నుంచి రూ.500 అదనపు భారం పడుతుదంన్నారు. వెంటనే ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. ఈ ప్రజా చైతన్య యాత్ర మార్చి 17 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ బృందంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం, డివైఎఫ్ఐ నాయకులు వి.రాంబాబు, రాజేష్, పాపయ్యమ్మ పాల్గొన్నారు.

నిడదవోలులో...

దేవరపల్లి : దేవరపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాచైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం దేవరపల్లిలో చంద్రబాబు నాయుడు కాలనీలో పర్యటించింది ఈ సందర్భంగా పలువురు సమస్యలను ఏకరువు పెట్టారు. కాలనీ ఏర్పడి 25 ఏళ్లయినా డ్రెయినేజీలను నేటికీ ఏర్పాటు చేయలేదన్నారు. డ్రెయినేజీలు లేక వాడకపు నీరు వీధుల్లోకి వస్తుందన్నారు. వర్షా కాలంలో పరిస్థితి మరీ దయణీయంగా ఉంటుందన్నారు. వాడకపు నీరు మురుగునీరు రోడ్లపైకి చేరి తీవ్ర దుర్గంధం వస్తుందన్నారు. రోజులతరబడి మురుగు పేరుకుపోవడంతో దోమలు విపరీతంఆ పెరిగిపోతున్నాయి. తాగునీటి సదుపాయం లేకపోవడం వల్ల కిలోమీటర్ దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. పైప్ లైన్లు వేసినప్పటికీ మోటార్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల తాగునీటి సరఫరా జరగట్లేదన్నారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి ఎస్ భగత్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాత్రమే నాయకులు వస్తున్నారన్నారు. గెలిచిన తరువాత ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారన్నారు. తక్షణమే పాలకులు స్పందించాలని లేకపోతే స్థానికులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉండవల్లి కృష్ణారావు, పిన్నమనేని సత్యనారాయణ, కె.రత్నాజీ, అయినపర్తి శ్రీనివాసరావు తదితురులు పాల్గొన్నారు. స్థానికులు అడపా సూర్యారావు, అడపా గోవర్ధన్, టి.రామకృష్ణ, ఎన్.కుమారి, టి.మోహన్, షేక్ బాషా, షేక్ మీరాభి, టి.బన్నీ, జి.కుమారి, ఎ.వెంకటేష్ ఖండవల్లి అనంతలక్ష్మి తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు.

దేవరపల్లిలో...

వాంబే గృహాల వద్ద పర్యటిస్తున్న సిపిఎం నాయకుల బృందం

నిడదవోలు : అసంపూర్తిగా ఉన్న తహశీల్దార్ కార్యాలయం నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, సిపిఎం డిమాండ్ చేసింది. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న నిర్మాణ స్థలం వద్ద ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడారు. రూ.40లక్షలతో మున్సిపల్ కార్యాలయం పక్కనే వున్న స్థలంలో తహశీల్దార్ కార్యాలయాన్ని నిర్మించేందుకు గత ప్రభుత్వం పనులను ప్రారంభించిందన్నారు. అప్పటి మంత్రి పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేశారన్నారు. అనంతరం పనులను అర్థాంతరంగా నిలిపి వేశారని తెలిపారు. తక్షణమే నిర్మాణం పూర్తి చేయాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో కలిపి రెండు అంతస్తుల భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందరబాబు, జి.కృష్ణ, జి.డేనియేల్, జి.ప్రసన్న, వి.ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

వినతిపత్రం అందిస్తున్న రాంబాబు

రైళ్ల హాల్ట్ కోసం వినతి

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు రైల్వే స్టేషన్‌లో జన్మభూమి, ఎల్‌టిటి, కోకనాడ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లకు హాల్ట్ ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌కి పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు జువ్వల రాంబాబు వినపత్రం ఇచ్చారు. అరుణ్‌కుమార్‌జైన్ బుధవారం నిడదవోలు రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జువ్వల రాంబాబు మాట్లాడారు. నిడదవోలు నియోజక వర్గం కేంద్రంగా, రెండో తరగతి శ్రేణి మున్సిపాలిటీగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఏజెన్సీకి ముఖ ద్వారంగా ఉందన్నారు. విశాఖపట్నం, విజయవాడల మధ్య మేజర్ రైల్వే జంక్షన్‌గా ఉన్న నిడదవోలులో జన్మభూమి, ఎల్‌టిటి, కోకనాడ ఎక్స్ ప్రెస్‌లకు హాల్ట్ ఇవ్వాలని కోరారు. కోవిడ్ సమయంలో నిడదవోలు-భీమవరం-నరసాపురం ప్యాసింజర్ రైళ్లను నిలిపేశారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. కాకినాడ - విజయవాడ పాస్ట్ పాసింజర్‌కు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎత్తివేసిన ఆర్ఎంఎస్ కార్యాలయం, ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, జిఆర్‌పి పోలీస్ స్టేషన్, రైల్వే కోర్టులను పునరుద్ధరించాలని కోరారు.

'యువత పోరు'కు తరలిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-గోకవరం

కాకినాడ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన 'యువత పోరు' కార్యక్రమానికి మండలం నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బుధవారం తరలి వెళ్లారు. వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసిపి నాయకులు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లామన్నారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు, నాయకులు సుంకర వీరబాబు, దాసరి చినబాబు, గుల్లా ఏడుకొండలు, బి.రాజు, బి.చిన్నిబాబు, కె.సుమంగళి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డున పడ్డ పశు వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మూడేళ్లుగా 1962 హెల్ప్ లైన్ పశు వైద్య మొబైల్ క్లినిక్ వాహనాలను నిలిపేసి, కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడంతో రోడ్డున పడఆడమని, తమను విధుల్లోకి తీసుకోవాలని పశువైద్య సిబ్బంది కోరుతున్నారు. ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఫెడరేషన్, 1962 హెల్ప్ లైన్ వెటర్నరీ మొబైల్ క్లినిక్ యూనియన్ సమావేశం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో బుదవారం జరిగింది. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.హేమసుందర్, కె.రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి బివిఎన్.పూర్ణిమరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పశు వైద్య మొబైల్ క్లినిక్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసు కోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తారని హెచ్చరించారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లా నూతన కమిటీని ఎన్ను కున్నారు. .గౌరవధ్యక్షునిగా బివిఎన్. పూర్ణిమరాజు, అధ్యక్షునిగా ఎ.హేమ సుందర్, ప్రధాన కార్యదర్శిగా కె.రాజేష్, ఉపాధ్యక్షులుగా జి.రాజారత్నం, ఎ.సాయిశ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలుగా ఉపేంద్ర, బి.గోవిందరాజు, కోశాధికారిగా కె.సురేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యూనియన్ నూతన కమిటీ

ఇళ్ల నిర్మాణాలకు అదనపు సాయం

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్

అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు అదనపు ఆర్థిక సాయం కింద రూ.138.57కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో పిఎంఎవై 1.0 అర్బన్, గ్రామీణ్ 1.0 పథకాల ద్వారా 429 లే-అవుట్లు, సొంత స్థలాల్లో ఇళ్లు మంజూరై వివిధ దశల్లో ఉన్న 11,345 మంది ఎస్‌సిలు, 549 మంది ఎస్‌టిలు, 15,547 మంది బిసిలకు ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. జిల్లాలోని నియోజక వర్గం వారీగా అనపర్తి 3,926, రాజానగరం 2,530 రాజమండ్రి రూరల్ 2,082, రాజమండ్రి అర్బన్ 4,987, కొవ్వూరు 4,611, నిడదవోలు 3,825, గోపాలపురం 5,480 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతారాన్నరు. ఎస్‌సి, బిసిలకు రూ.50వేలు, ఎస్‌టిలకు రూ.75వేల మేర ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈ ఏడాది మే నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. జూన్ 4వ తేదీకి నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సంధర్భంగా రాష్ట్ర వ్యాప్తముగా 5 లక్షల గృహ ప్రవేశాలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా జిల్లాకు 10,794 ఇళ్లను పూర్తి చేసేందుకు లక్ష్యంగా ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు 4,796 ఇళ్లు పూర్తి అయ్యాన్నారు. మిగిలిన 5,998 ఇళ్లను పూర్తి చేయాల్సి ఉదన్నారు.

నీటి తీరువా బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

మండలంలోని రైతులందరు 1432 ఫసలీ వరకు కట్టాల్సిన నీటి తీరువా బకాయిలను వెంటనే చెల్లించాలని తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా బకాయిలను ఆన్‌లైన్‌లో చెల్లించి, రశీదు తీసుకోవాలన్నారు. ఆలస్యంగా చెల్లిస్తే వడ్డీ కట్టాల్సి ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పది రోజుల్లోపు బకాయిలు చెల్లించాలని సూచించారు. 1433, 1434 ఫసలీలకు రైతుల బాకీ జాబితాల ఆన్ లైన్‌లో నమోదు ప్రక్రియ కొన సాగుతున్నందున, ప్రక్రియ పూర్తయిన వెంటనే వాటి బకాయిలు కూడా చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలను విఆర్ఒ లేదా తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

'ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చిందే వైసిపి'

ప్రజాశక్తి-కడియం

ప్రజల నుంచి పుట్టుకొచ్చిందే వైసిపి అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్రస్టాలిన్ అన్నారు. కడియం దేవి సెంటర్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. భారీ కేక్ కట్ పంచారు. ఈ కార్యక్రమంలో తాడాల చక్రవర్తి, ఊటుకూరి శైలజ, తిరుమలశెట్టి శ్రీను, ఈలీ గోపాలం, సాపిరెడ్డి సూరిబాబు ఆకుల సుబ్బు, నాగిరెడ్డి మోహన్, కొండపల్లి పట్టియ్య, అయినవిల్లి వెంకటేశ్వరరావు, ఆరేటి వెంకట్రావు, సర్కార్ భాష, గుత్తుల వాసు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలోని ముస్లిం కాలనీలో మంగళవారం రాత్రి మైనార్టీ నాయకుడు జాఫర్ ఇంటిపై దాడి చేసిన కేసులో బుధవారం ముగ్గురు ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. వారిలో వెంకటాయపాలెం గ్రామం బొడ్డువారి పేటకు చెందిన పోతురాజు వినీల్ కుమార్, ద్రాక్షారామం ముస్లిం కాలనీ కి చెందిన ఇద్దరు మైనర్లను వేలంపాలెం రైల్వే ట్రాక్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఇద్దరు మైనర్లను జువెనైల్ జస్టిస్కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్ఐ వివరించారు.

నగల అపహరణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

బంగారు నగల అపహరణపై రఘుదేవపురం గ్రామానికి చెందిన ముత్తెపు నాగజ్యోతి బుధవారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్తతో కలిసి కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నామని నాగజ్యోతి తెలిపిది. బుధవారం ఉదయం ఎప్పటిలానే కూలి పనులకు వెళ్లామన్నారు. తమ కుమార్తె తొమ్మిది గంటలకు ఇంటికి తాళం వేసి పాఠశాలకు వెళ్లిపోయిందని తెలిపింది. సాయంత్రం వచ్చే సరికి ఇంట్లోని నాలుగు జతుల బంగారు చెవిలీలు, ఒక బంగారు చైను, రూ.20 వేల నగదు అపహరణకు గురైనట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.5 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో ఒక ఇంట్లో రూ.5కేజీల నగదు, పదిన్నర సవర్ల బంగారు నగలు అపహరణకు గురయ్యాయి. ఈ మేరకు కేసు నమోదైందని ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు.ఉండ్రాజవరం నిమ్మ తోటలో సీపాని చిరంజీవి, సీపాని విజయలక్ష్మిల కుటుంబం నివాసం ఉంటోంది. వారి కుమారుడి పెళ్లి నిమిత్తం ఇంట్లో రూ.5 లక్షల నగదు, పదిన్నర సవర్ల బంగారు నగలు ఉంచారు. మంగళవారం వారు బయటకు వెళ్లారు. ఈ సమయంలో వెనుక నుంచి ఇంట్లోకి చొరబడి బీరువాలో నగదు, నగలను అపహరించారు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఘటనా స్థలాన్ని సిఐ తిలక్, పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

చోరీ చేసిన 50 సెల్‌ఫోన్ల రికవరీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం సర్కిల్ పరిధిలోని రామచంద్రపురం, మండపేట ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారి ఫిర్యాదుల మేరకు వాటి రికవరీ కార్యక్రమం చేపట్టినట్లు డిఎస్‌పి రఘువీర్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మొత్తం 50 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఫిర్యాదులు చేసిన వారి వివరాలు ఆధారంగా ఐఎంఐ నెంబర్ అనుసంధానం చేసి తిరిగి యజమానులకు వాటిని అందజేస్తామని ఆయనను వివరించారు. రామ చంద్రపురం, మండపేట సిఐలు సహకరించారని ఈ సందర్భంగా డిఎస్‌పి తెలిపారు. పలు సెల్‌ఫోన్లను ఆయా వినియోగదారులకు ఇప్పటికే అంజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ, ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు విరుద్ధంగా ఉన్న చెరువుల ధ్వంసం

ప్రజాశక్తి - అమలాపురం

జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 438 ఆక్వా, చేపల చెరువులను త్వరగా ధ్వంసం చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మత్స్య, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలు ఉల్లంఘించిన చెరువుల ధ్వంసంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలు ఉల్లంఘించిన చెరువులలో ఇప్పటి వరకు 84 చెరువుల మాత్రమే ధ్వంసం చేశారన్నారు. మిగిలిన 354 చెరువులను ఏప్రిల్ 15 నాటికి పూర్తిగా ధ్వంసం చేసి నోటీసుల ద్వారా సంబంధిత రైతులకు పర్యావరణ జరిమానాగా ఎకరాకు రూ.10 వేలు, నీటి కాలుష్యానికి మరో రూ.10 వేలు చెల్లించాలని సూచించాలన్నారు. చెరువులు ధ్వంసానికి అవసరమైన జెసిబిలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధ్వంసం చేసిన చెరువులు మరల పునరుద్ధరణకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో సంబంధిత విఆర్ఒ, ఎఫ్‌డిఒలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు, జెసి టి.నిషాంతి, మత్స్యశాఖ జెడి ఎం.శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వహరణ ఇంజినీర్ శంకర్రావు, తహశీల్దార్లు (మామిడి కుదురు) సుబ్రహ్మణ్యా చారి, మల్కిపురం శ్రీనివాసరావు, సఖినేటిపల్లి వెంకటేశ్వరరావు, ఎఫ్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం



నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి 3.20 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు చేసిందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి సుమారు 3ఎకరాల 20సెంట్లు భూమిని కేటాయిస్తూ జి.ఒ.నెం. 84 జారీ చేసిందని ఆయన తెలిపారు. అనుమతుల కోసం పెండింగ్ లో ఉన్న సమస్యను విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీ ని ఆదేశించడం తో జి.ఒ ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. త్వరలోనే డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన చర్యలు ప్రారంభమౌతాయని ఆయన తెలిపారు. స్థలం కేటాయిస్తూ ఆదేశాలు జరిగింది చేసిన విద్యాశాఖ మంత్రి లోకేష్ ను ఎంఎల్ఎ సుబ్బరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. దీనితో ఈ ప్రాంత వాసుల హర్షం వ్యక్తంచేశారు.

కొండలు పిండి

ఆగని అక్రమార్కుల ఆగడాలు
రాజకీయ నాయకుల అండతో తవ్వకాలు

ప్రజాశక్తి - సీతానగరం

అక్రమార్కులు కొండలను సైతం పిండి చేస్తున్నారు. అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలను జేబుల్లోకి వేసుకుంటున్నారు. ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలో నాయకుల పంచకు చేరుతూ పబ్బం గడుపుతున్నారు.

మండలంలో నల్లగొండ, కేశవరం, పెద్ద కొండేపూడి, పురుషోత్తపట్నం, కూనవరం, కాటవరం, ముగ్గళ్ల, రఘుదేవపురం గ్రామాల్లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న గ్రావెల్ కొండలను అక్రమంగా

మాయమైన కొండలో సగభాగం

తవ్వేస్తున్నారు రాజకీయ బ్రోకర్లు. మైనింగ్ అనుమతులు లేకుండా వేల క్యూబిక్ మీటర్లు ఎర్రమట్టి, గ్రావెల్ తవ్వేస్తూ లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ కండువా కప్పేసుకుంటూ అడ్డంకులు లేకుండా చూసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులతో కూడిన ఫ్లెక్సీలు వేయించుకుని మరోపక్క నాయకులకు విధేయులుగా నటిస్తూ పబ్బం గడిపేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీ కార్యాక్రమాల సమయంలో నానా హంగులు, ఆర్భాటాలు చేస్తున్నారు. అదును చూసుకుని అధికారులను మచ్చిక చేసుకోవడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. నల్లగొండలో ఉన్న ఎస్‌సిటి, ఎస్‌టిలకు సంబంధించిన డీ పట్టా భూముల్లో పొలం యజమాని అనుమతి లేకుండా, మైనింగ్ శాఖ, రెవెన్యూ అధికారులు అనుమతి లేకుండా ప్రతి రోజూ రాత్రి 11 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు కొండలను తవ్వేస్తున్నారు. బొండు మట్టి, గ్రావెల్ కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. తవ్వేసిన గ్రావెల్ కొండలు చూసి దళిత రైతులు లబోదిబోమంటున్నారు. సీతానగరం మండలంలో ఇలా గ్రావెల్ తవ్వకాలు జనసేన నాయకుని కనుసన్నల్లోనే జరుగుతందని బాధిత రైతులు చెబుతున్నారు. జిల్లా మైనింగ్ అధికారులు సర్వే చేసి, దోపిడీ దారులపై కేసు నమోదు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

అక్రమ తవ్వకాలు జరిగిన ప్రాంతం

అక్రమ తవ్వకాలపై అధికారుల తనిఖీలు

మండలంలో నల్లగొండ, కేశవరం, పెదకొండేపూడి, పురుషోత్తపట్నం, కూనవరం, కాటవరం, ముగ్గళ్ల, రఘుదేవపురం గ్రామాల్లో గ్రగావెల్ కొండలను అక్రమంగా తవ్వేస్తున్నారనే

సర్వే చేస్తున్న అధికారులు

పిర్యాదు మేరకు బుధవారం జిల్లా మైనింగ్ శాఖ అధికారులు సర్వే చేపట్టారు. మైనింగ్ అధికారులకు సంఘటనా స్థలానికి చేరుకుని అక్రమ తవ్వకాలు జరిపిన ప్రాంతంలో సర్వే చేశారు. బాధిత రైతు నుంచి వివరాలు సేకరించారు. స్టేట్ మెంట్ నమోదు చేసుకున్నారు. బాధ్యులపై చర్యలు నిమత్తం కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో మైనింగ్ ఆర్ఐ జ్యోతి, టిఎ శైలజా తదితరులు పాల్గొన్నారు.

గోదావరి టాలెంట్ టెస్ట్‌లో సరస్వతి విద్యార్థుల హవా

ప్రజాశక్తి - కోరుకొండ

స్థానిక కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు ఎడ్యుకేషనల్ స్పెషల్ వారు నిర్వహించిన గోదావరి టాలెంట్ టెస్ట్ హిందీ విభాగంలో రాష్ట్ర, జిల్లా ర్యాంకులను కైవసం చేసుకున్నారు. గోదావరి టాలెంట్ టెస్ట్ హిందీ విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని చెనుబోయిన మంజీరారామపద్మజ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించగా, ఐదో తరగతి విద్యార్థులు శివద్వేజేష్‌రాజా, హమీద్ సుభాన్, హేమశ్రీ కీర్తి మూడో ర్యాంకు సాధిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను సరస్వతి విద్యానికేతన్ కరెస్పాండంట్ పెనకటి గంగాధర్‌రావు, వైస్ ప్రిన్సిపల్ నాళం దుర్గాప్రసాద్, హెడ్ మిస్ట్రెస్ కాకర ప్రభావతి, భవాని, అన్నపూర్ణ, శైలజా ప్రియదర్శినిబాబు, వసంత్, నాగేశ్వరరావు, భాగ్యరేఖ, అను, దేవి, ప్రసన్న తదితరులు అభినందించారు.

నిరంతర అభ్యసనం అవసరం : జెసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆధునికతకు అణుగుణంగా, ప్రజల అవసరాలకు గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న క్రమంలో సమర్థవంతంగా సేవలందించాలన్నా.. భవిష్యత్తు కార్యాచరణకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నా నిరంతర అభ్యసనం అవసరమని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు అన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కర్మయోగి భారత్ ద్వారా అందించే ఆన్‌లైన్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి, మార్చి 20లోగా ఆయా కోర్సులు పూర్తిచేసి, సర్టిఫికెట్లు పొందాలని జెసి ఎస్.చిన్నరాముడు సూచించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా అధికారులు, డిడిఒలతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ సీనియర్ సలహాదారు ఎం.వెంకటేశ్వరస్వామితో కలిసి ఐగాట్ కర్మయోగి కోర్సులపై వర్చువల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. న్యూ ఢిల్లీ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి

ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఐ గాట్ కర్మ యోగి కోర్సులను అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది పూర్తిచేయాలన్నారు. ఇందుకు సిఎఫ్ఎంఎస్‌కు అనుసంధానించిన మొబైల్ నంబర్‌తో హెచ్ఐటిటిపిఎస్//ఐజిఒటికర్మయోగి. జి ఒవి.ఇన్//వెబ్‌సైట్‌లో లాగిన్ అయి మూడు కోర్సులు ప్రతి ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. హార్ట్ ఇన్ గవర్నెన్స్, కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయీస్, ఒరియెంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ కోర్సులు సులభ శైలిలో అన్‌లైన్‌లో పూర్తి చేయొచ్చన్నారు. మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కూడా కోర్సులు పూర్తి చేయొచ్చన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన కర్మచారిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాడ్జెట్స్, రివార్డులు, సర్టిఫికెట్లతో పాటు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతి కూడా ఉంటుందన్నారు.

సీనియర్ సలహాదారు ఎమ్.వెంకటేశ్వరస్వామి మాట్లాడుతూ ఓ ప్రభుత్వ ఉద్యోగి కర్మచారి నుంచి కర్మయోగిగా మారి సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలుకల్పించే ఆన్‌లైన్ స్వీయ అభ్యసన సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తున్నారన్నారు. వీటి వివరాల పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మొత్తం ఈ పోర్టల్‌లో 1800 కోర్సులు ఉన్నాయన్నారు. వాటిలో పై పేర్కొన్న మూడు కోర్సులు తప్పనిసరిగా అధికారి నుంచి 4వ తరగతి ఉద్యోగి వరకూ పూర్తి చేయాలన్నారు. కోర్సులను పూర్తి చేసేందుకు ఎస్ హరినాథ్ 9652171785, వి.సృజన 9063494729, కె.వెంకటేష్ 7207397639, పి.మనీషా 9063494720 సహకారం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, వెబ్ నార్ ద్వారా జిల్లా అధికారులు, డిడిఒలు పాల్గొన్నారు.

తాడిపర్రు హైస్కూల్లో ఉత్సాహంగా ఫేర్ వెల్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని తాడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులు ఫేర్ వెల్ పార్టీ పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం కోటిపల్లి సరోజిని మాటాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పదో తరగతి పునాది వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ దుస్తుల్లో బాలికలు, బాలురు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

ప్రసూతి సెలవులు ఇవ్వాలి

ప్రజాశక్తి- కడియం

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మేటర్నిటీ లీవ్‌కు సంబంధించిన ప్రకటన హర్షించదగ్గ విషయమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు పి.రవికుమార్ అన్నారు. ఎన్ని కాన్పులుకైనా ఈ లీవును వర్తింప చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు కూడా వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

5వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మెయిన్ బజార్‌లో మదన గోపాలస్వామి ఆలయం వద్ద బుధవారం 5వేల మందికి అన్నదాన నిర్వహించారు. మదన గోపాలుని వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఉత్సవ కమిటీ చైర్మన్ సింహాద్రి జనార్ధన్‌రావు తెలిపారు. ఆలయ అర్చకులు గోవర్ధనం సాయి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పరీక్షలకు 16 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - చాగల్లు, తాళ్లపూడి

చాగల్లు, తాళ్లపూడి మండలాల్లో బుధవారం జరిగిన ఇంటర్ పరీక్షలకు 16 మంది గైర్హాజరయ్యారు. చాగల్లు శ్రీవెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ఐదుగురు గైర్హాజర్యారని ప్రిన్సిపల్ కె.పావని తలెఇపారు. 104 మంది విద్యార్థులుకు 99 మంది హాజరయ్యారన్నారు. తాళ్లపూడిలో 11 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని ఎగ్జామ్ చీఫ్ గౌరీనాథ్ తెలిపారు. వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా, 199 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని చీఫ్ తెలిపారు.

పాఠశాల శత వార్షికోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వేగయమ్మపేట గ్రామంలో గల శ్రీ మహాలక్ష్మమ్మ హిందూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శత వార్షిక ఉత్సవాలు ఏర్పాటుకు బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, పూర్వవిద్యార్థులు గ్రామపెద్దలు ఆధ్వర్యంలో శత వార్సీకోత్సవం నిర్వహించేందుకు సమావేశం నిర్వహించారు. 1928 సంవత్సరంలో శ్రీ రాజా శ్రీ వాడ్రెవు విశ్వాసుంధరరావు తల్లి పేరు మీద వేగయమ్మపేట గ్రామంలో మహాలక్ష్మమ్మ హిందూ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేశారు. సమావేశం లో పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు గ్రామపెద్దలు పాల్గొన్నారు

నేడు ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ

ప్రజాశక్తి - చాగల్లు

స్థానిక ప్రజాప్రతినిధులకు గురువారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు. చాగల్లు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణా తరగతులకు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు. గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణలో 2025-26 గ్రామపంచాయతీ వార్షిక ప్రణాళికలు తయారీ, మార్గదర్శకాలు వంటి వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు.

ఉండ్రాజవరం : స్థానిక ప్రజాప్రతినిధులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ వివివిఎస్.రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులందరికీ ఈ శిక్షణ ఉంటుందన్నారు. మండలంలోని స్థానిక సంస్థల నుంచి మండల స్థాయి వరకూ వివిధ స్థాయిల్లో ఉన్న ప్రజాప్రతినిధులు అందరూ ఈ సమావేశానికి హాజరవ్వాలని కోరారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, చిలకపాడు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం. /2025 — తేది.10-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, చిలకపాడు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు టెండర్లు పిలుచుటకు ది. 17-03-2025 వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు ఉదయం 10.30 లకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేక అధీరానం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుద్ధ్య నిర్వహణ - 3	రూ. 100/- (1కి)
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ - 2	రూ. 100/- (1కి)
3	వీధి దీపములు రిపేరు చేయుటకు - 1	రూ. 100/- (1కి)
4	బుక్స్ & స్టేషనరీ సామాన్లు సరఫరా	రూ. 200/-
5	విద్యుత్ విడి పరికరములు కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే	రూ. 200/-
6	పి.హెచ్. సామానులు సప్లయి	రూ. 200/-

పై అయిటముల కాలపరిమితి 2025-2026 అనగా 01-04-2025 నుండి 31-03-2026 వరకు.

సం/- **టి.వి.సూర్యకుమారి,** సర్పంచ్, గ్రామపంచాయతీ, చిలకపాడు, ఉండ్రాజవరం, తూర్పుగోదావరి జిల్లా
సం/- **చోళ్ళ రాజు,** పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, చిలకపాడు, ఉండ్రాజవరం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, ఏడిద

టెండరు ప్రకటన

రిక.నెం. 20/2025 — తేది.12-03-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని ఏడిద గ్రామపంచాయతీకి 2025-2026 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు యీ దిగువ చూపిన అయిటములు దాఖలా సామాగ్రి సరఫరా చేయుటకు ది. 24-3-2025వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు టెండర్లు స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం 3.30 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షమున సీల్డు టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది రశీదును టెండరు దరఖాస్తుతో జతపర్చి దాఖలు చేయవలెను. మిగిలిన కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. టెండర్లు ఆమోదించుటకు గాని, నిరాకరించుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

షెడ్యూలు-1

వ.నెం.	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	2025-2026 సం॥రంనకు కార్యాలయమునకు అవసరమగు స్టేషనరీ సరఫరా చేయుటకు	రూ. 500/-
2	2025-2026 సం॥రంనకు అవసరమగు ప్రజారోగ్య సామాగ్రి మరియు క్రిమి సంహారక మందులు సరఫరా చేయుటకు	రూ. 500/-
3	2025-2026 సం॥రంనకు అవసరమగు చేతి పంపుల విడిభాగములు సరఫరా మరియు రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు విడిభాగములు సరఫరా చేయుటకు	రూ. 500/-
4	2025-2026 సం॥రంనకు అవసరమగు వీధి విద్యుత్ పరికరాల (ఎలక్ట్రికల్) విడిభాగములు సరఫరా చేయుటకు	రూ. 500/-
5	2025-2026 సం॥రంనకు ప్రజారోగ్య పనులు చేయుటకు గాను 20 మంది సిబ్బంది (ప్రతి మనిషి విడివిడిగా దాఖలు చేయవలెను)	రూ. 100/-
6	2025-2026 సం॥రంనకు చేతి పంపుల రిపేరు చేయుటకు గాను ఒక మనిషి సేవలు	రూ. 100/-
7	2025-2026 సం॥రంనకు రక్షిత మంచినీటి పథకం ఆపరేటు చేయుటకు గాను ముగ్గురు సేవలు (ప్రతి మనిషి విడివిడిగా దాఖలు చేయవలెను)	రూ. 100/-
8	2025-2026 సం॥రంనకు కార్యాలయ నెట్ వాచ్‌మెన్ సేవలు ఒక మనిషి	రూ. 100/-
9	2025-2026 సం॥రంనకు శానిటరీ మేస్త్రీ ఒక మనిషి సేవలు	రూ. 100/-
10	2025-2026 సం॥రంనకు ట్రాక్టరు డ్రైవరు సేవలు - 2 (ఇద్దరు)	రూ. 100/-
11	2025-2026 వీధి విద్యుత్ దీపముల రిపేర్ సేవలు చేయుటకు గాను ఒక మనిషి సేవలు	రూ. 100/-

గమనిక: 1. అయిటం నెం. 5, 6, 7, 8, 9, 10, 11 నకు ప్రస్తుతం పనిచేయువారు దాఖలు చేయు టెండర్లుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. అయిటం నెం. 10 నకు టెండరు దాఖలు చేయగోరు వారు ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన వారై ఉండవలెను.

సం/- **పి.శ్రీనివాస్,** పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, ఏడిద
సం/- **బూరిగ ఆశీర్వాదం,** సర్పంచ్, గ్రామపంచాయతీ, ఏడిద

బహిరంగ ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, పేర్రాజుపేట కాపురస్తులు శ్రీ కోసూరి శేషారావు గారి కుమారుడు **కోసూరి మాధవరావు** అనువారు మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి శ్రీ ముమ్మిడి వీరరాఘవులు గారి కుమారుడు ముమ్మిడి దుర్గరాజు గారి యొక్క స్వార్జిత బాపతు ఆస్తి అయి ఉన్నది. అనగా వారు ది.18-06-2011 సం॥రం తేదీన రావికొండలరావు రాగాల గారి తరపున పవర్ ఆఫ్ అటార్నీ హోల్డరు అయినటువంటి చోడిశెట్టి శ్రీనివాసరావు గారి వద్ద క్రయం పొంది క్రయ దస్తావేజు నెం.**4840/2011**రుగా రిజిష్టరు పొందినటువంటి ఆస్తి అయిఉన్నది. సదరు ఆస్తిని వారు అమ్మజూపగా మా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని కొంత రొక్కము అడ్వాన్సు రూపేణా వారికి ఇచ్చి క్రయ అగ్రిమెంటు పొంది యున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, తనఖాలు గాని మరియే ఇతర ఆక్షేపణలు ఉండియున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఒక వారం రోజులలోపు సరియైన సాక్ష్యాధారములతో ఈ క్రింది చిరునామాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. ఎట్టి అభ్యంతరములు రాని యెడల సదరు ఆస్తి నిష్పేచీ ఆస్తిగా భావించి మా క్లయింటు సదరు ఆస్తిని కొనుగోలు చేసి క్రయదస్తావేజు పొందుదురు అని తెలియజేయడం అయినది. గడువు తేదీ తరువాత వచ్చు అభ్యంతరములు మా క్లయింటును ఏ విధంగానూ బైండు చేయజాలవు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ సబ్-రిజిస్ట్రారులో చేరిన, ఎస్.అచ్యుతాపురం గ్రామం తాలూకా, మధురానగర్‌లో స.నెం.162రులో ప్లాటు నెం.794రు తాలూకు చ॥గ॥ 209లు ఖాళీ స్థలమునకు హద్దులు కొలతల వివరములు:

తూర్పు: అ॥ 57లు - ప్లాటు నెం.793రు స్తలం, **పడమర:** అ॥ 57లు - ప్లాటు నెం.795రు స్తలం, **ఉత్తరం:** అ॥ 33లు - 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ॥ 33లు - ప్లాటు నెం.782రు స్తలం. సదరు హద్దుల మధ్యస్తము అయిన చ॥గ॥ 209లు ఖాళీ స్తలము అందలి సర్వం సహా.

కాకినాడ
ది.12-03-2025

మల్లిపూడి కనకదుర్గ
పాకలపాటి అశోక్‌బాబు
న్యాయవాదులు, డో.నెం.7-8-2, రామారావుపేట
కాకినాడ - 533 004, సెల్: 9059969688

ఒరిజినల్ మార్కుల మెమోలు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన కోపెల్ల శేష సాయి పృధ్వి నాయుడు కు చెందిన ఒరిజినల్ బీ.టెక్ మార్కుల మెమోలు నెం-17A81AO365 జిరాక్స్ నిమిత్తం నల్లాకులవారిపాలెం గ్రామం నుండి పెరవలి జాతీయ రహదారి మీద వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది అడ్రస్కు అందజేయగలరు.

అడ్రస్:
కోపెల్ల శేష సాయి పృధ్వి నాయుడు
S/o. కోపెల్ల శ్రీనివాస్, డోర్ నెం -1-63
నల్లాకులవారిపాలెం గ్రామం
పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా పిన్ -534328
ఫోన్ -9398192317

దస్తావేజు పోయినది

నాకు చెందిన పిఠాపురం మండలం, లక్ష్మీనరసాపురం గ్రామము తాలూకు బెజవాడ సత్యవతి & అదర్స్ నుండి డో.నెం 4-22 రు, సర్వే నెం. 343 రు, చ॥గ॥ 145లు ల ఇంటికి చెందిన **ఒరిజినల్ దస్తావేజు తేది. 09-03-2025, ద. నెం. 210/2023 రు,** గలది ది. 04-03-2025 సం॥రం తేదీన లక్ష్మీ నరసాపురం గ్రామము నుండి నా భర్త గారికి చెందిన వెహికల్‌పై వెళుతుండగా కవరులో పెట్టిన ఒరిజినల్ దస్తావేజు విరవాడ గ్రామము మెయిన్‌రోడ్డు వద్దకు చేరుకొను సరికి చూచుకొనగా దారిలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

అందజేయవలసిన చిరునామా:
సాన లక్ష్మావతి
W/o. శ్రీనివాసు, ఎల్.ఎన్.పురం
పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 94936 52429

నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 2/2023 in O.S. No. 140/2019

Between:
రిమ్మలపూడి అమ్మాజి, భర్త: వీరాజు, హిందువు, వయస్సు 48 సం॥లు, హౌస్ వైఫ్, డోర్ నెం. 22-4-6, మండపేట, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కోనసీమ జిల్లా), ఆంధ్రప్రదేశ్, ఆలమూరు JCJ. -పిటీషనర్/ డిక్రీ హోల్డర్

మరియు

తేజోమూర్తుల వల్లి కామేశ్వరి సుబ్బలక్ష్మి, భర్త: తేజోమూర్తుల శ్రీనివాసరావు (లేటు), హౌస్ వైఫ్, డోర్ నెం. 47-4-31, మండపేట, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కోనసీమ జిల్లా), ఆంధ్రప్రదేశ్, ఆలమూరు JCJ. -రెస్పాండెంట్/ జడ్జిమెంట్ డెబ్టర్

పై పిటీషనర్ డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్/ జడ్జిమెంట్ డెబ్టర్ భర్త అయిన తేజోమూర్తుల శ్రీనివాసరావు గారి డెత్ బెనిఫిట్స్‌ను I.A. No. 531/2019 in O.S. No. 140/2019 రూగా తోడజప్తు చేసిన వాటిని గార్నిషీ వద్ద నుండి పై కోర్టు వారికి పంపించమని పై E.P. గ్రంథమును దాఖలు చేసియున్నారు. సదరు పై E.P. గ్రంథములో మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించినందున, మీకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, పై E.P. గ్రంథములో మీకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, **తేదీ 28-03-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ 10.30 నిమిషములకు** హాజరై మీ వాదనను తెలియపరచుకోవలెను. లేని యెడల పై కోర్టు వారు మీకు పరోక్షముగా నిర్ధారించబడునని మీకు తెలియపరచడమైనది.

వి.ఎస్.ఎన్.చౌదరి
అడ్వకేట్, మండపేట-533308

NOTICE
In the Court of the V Addl. Judicial 1st Class Magistrate, Kakinada
O.S. No. 977/2024

Between:
Nulukurthi Veera Raghava Rao, S/o. late Krishna Murthy, D.No. 3-218, Indrapalem, Kakinada Rural Mandal, Kakinada ...Plaintiff
AND
Adapa Chakra Rao, S/o. Rama Rao, aged 51 years, Tapi Mastry, Adapa vari Veedhi, Karakuduru, Pedapudi (M), Kakinada Dt., ...Defendant

Whereas the Plaintiff filed the above suit the Plaintiff against and another for recovery of the suit loan and other reliefs. The above suit is posted **to 27-3-2025** for your appearance with your defendance if any **at 10.30 A.M.** on the above said date before the Hon'ble Court failing which the suit and will be heard determined with costs.
(By Order of the Hon'ble Court)

P.V.V.SATYANARAYANA MURTHY
Advocate, D.No. 2-36,
Madhura Nagar, Kakinada,
Cell: 9490645636

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
Arbitration Appeal No. 7/2023

Between:
Seva Sugunakar ...Appellant
AND
M/s. Shriram Finance Limited & 2 others ...Respondents
R-2: Chaganti Hari Vishnu, S/o. Veerabhadra Rao, D.No. 2-50/A, Near Vinayaka Temple, Rayapalli Village, Addateegala Mandal, A.S.R. District. ...2nd Respondent

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 12-3-2025 — **జి.వి.వి.సత్యనారాయణ**, అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 30/2023

Between:
1. Satyavolu Sandhya
2) Satyavolu Suneetha ...Plaintiffs
AND
D-5: Thota Veera Venkata Manikumar, S/o. Veera Venkata Satyanarayana, Hindu, aged 27 years, Business, R/o. D.No. 13-171/1, Juvvaladoddi Village, Biccavolu Mandal, E.G.District. ...5th Defendant

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 25-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి 12-3-2025 — **జి.వి.రామలక్ష్మి**, అడ్వకేట్స్, రాజమండ్రి